
బర్డ్‌ఫ్లూతో మరో మహమ్మారి!

ప్రపంచ ఉపద్రవంగా పరిణమించొచ్చు
'స్క్రిప్స్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్' శాస్త్రవేత్తల హెచ్చరిక › 7



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



ఆయుష్మాన్‌భవ!

70 ఏండ్లు పైబడిన వారందరికీ 5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా
ఆదాయం, సామాజిక స్థితి, వృత్తితో సంబంధం లేకుండా ఆయుష్మాన్ భారత్ › 7

బుధవారం WEDNESDAY 11.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 186 ‖ వెల (Price) రూ.6.50

గీతా జయంతి

బుధవారం, సూర్యోదయం: 6-36, సూర్యాస్తమయం: 5-43. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి రాత్రి 1-10 వరకు. నక్షత్రం: రేవతి పగలు 11-48 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 12-09 నుంచి పగలు 1-32 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-47 నుంచి పగలు 12-31 వరకు. అమృతకాలం: ఉదయం 9-34 నుంచి ఉదయం 11-03 వరకు. పునర్ అమృతకాలం రా 3-15 నుంచి తెల్లవారుజామున 4-43 వరకు. సర్వేషాం మోక్షద ఏకాదశి.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline




పోలీసుల దమనకాండలో గాయపడి ఉస్మానియా దవాఖానలో చికిత్స పొందుతున్న ఆశా కార్యకర్తలను కేటీఆర్ పరామర్శించారు. వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీమంత్రులు సబిత, జగదీశ్‌రెడ్డి, మహమూద్‌అలీ, నేతలు ఆయన వెంట ఉన్నారు.

## బహుజన తల్లికి బంగారం ఉండొద్దా?

- జీవోలతో తెలంగాణ తల్లిని మారుస్తరా?
- తల్లిని బీదగా ఉండాలని కోరుకుంటరా?
- కాంగ్రెస్ తల్లి కాళ్ల కింద ఉద్యమ పిడికిళ్లా?
- తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే కుట్ర
- కొండారెడ్డిపల్లి అయినా.. కొడంగలైనా రుణమాఫీ మొత్తం పూర్తయినట్టు నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకొంటా..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

ఏడాది పాలనలో పేర్ల మార్పే తప్ప బతుకులు మార్చే పని కాంగ్రెస్ సర్కార్ చేయలేదు. ఏండ్ల తరబడి పాడుకుంటున్న జయజయహే తెలంగాణ గేయాన్ని మార్చింది. కాకతీయతోరణం, రామప్ప పదాలను తొలగించింది. రాష్ట్ర చిహ్నంలోని కాకతీయతోరణం, చార్మినార్‌లను తొలగించింది. పేర్లను, విగ్రహాలను మారుస్తూ తెలంగాణ ఆత్మగౌరవాన్నే దెబ్బతీస్తున్నది. -కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో 100 శాతం రుణమాఫీ అయినట్టు రైతులు చెప్తే తాను రాజకీయాలు వదిలేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో గాని, సొంత నియోజకవర్గం కొడంగల్‌లో గాని మీడియా వెళ్లి రైతులను కలిసి వివరాలు › 2వ పేజీలో



## వెయ్యేండ్ల సంస్కృతి విచ్ఛిన్నమా?

- ఇటు హననం.. అటు ఉత్సవమా?
- కోటి రూపాయలు ముఖ్యం కాదు..
- కోట్లాది ప్రజల గుండెల్లో తల్లి ముఖ్యం
- అందుకే పురస్కారాన్ని తిరస్కరించిన
- తెలంగాణ తల్లిని మార్చడమంటే మన ప్రతీకలను అవమానించడమే
- గ్రామీణ మహిళ చెయ్యి ఖాళీగా ఉండదు.. పనిముట్టు తప్పక ఉంటది
- అప్పులు అంటూనే దుబారా ఖర్చు
- ఆరు గ్యారెంటీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇవన్నీ చేస్తున్నరు
- సమస్య కానిదాన్ని సమస్య చేస్తున్నరు
- 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో ప్రముఖకవి నందిని సిధారెడ్డి › 5



బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు ప్రజలు క్షీరాభిషేకాలు నిర్వహించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృతంతో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ కవిత

## ఆడబిడ్డలను అవమానిస్తరా?

- సన్మానాలకు పురుషులే తప్ప మహిళలు పనికిరారా?
- కవులు, కళాకారుల్లో ఆడబిడ్డలకు చోటు ఇవ్వలేదేం?
- తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరంచేయలేరు
- జీవోతో భావోద్వేగాలను మార్చలేరు: ఎమ్మెల్సీ కవిత

**ఊరూరా తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం**

విగ్రహం రూపురేఖలు మార్చడంపై జనాగ్రహం › 3

తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు ప్రజలు క్షీరాభిషేకాలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ అవమానపర్చిందని, విగ్రహం రూపురేఖలను మార్చి అపచారం చేసిందని నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు.

# తెలంగాణ తల్లి ఆక్రోశం

## రేవంత్‌రెడ్డి మంచోడు కాదు.. ముంచేటోడు

- బతుకుదెరువైన షాపును కూలగొట్టిండు
- సామాన్లు తీసుకునే టైం కూడా ఇయ్యలే
- కేపీహెచ్‌బీ కాలనీ ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపులో బాధితురాలు జయమ్మ ఆవేదన
- 'కేసీఆరే రావాలె.. న్యాయం చేయాలె' అని వేడుకోలు



> *సీఎం రేవంత్‌రెడ్డి మంచోడు కాదు.. ముంచేటోడు! ఇప్పటికే సగం ముంచిండు. కేసీఆర్ సార్ రాకుంటే మొత్తం ముంచేస్తడు. కేసీఆర్ ఉన్నప్పుడు పేదల బతుకులు బాగుండె. మళ్లా కేసీఆర్ సారే రావాలె.. మాకు న్యాయం చేయాలె..* - బాధితురాలు జయమ్మ

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 10 : 'మాలాంటి పేదలకు న్యాయం చేసేది కేసీఆర్ సారే.. సార్‌ను కలుస్తా.. కాళ్లు పట్టుకొని నా కష్టాన్ని చెప్పి ఆదుకోవాలని వేడుకుంటా' అని కూల్చివేతల బాధితురాలు జయమ్మ చెప్పింది. రోడ్డు పక్కన తన కొడుకు పంచర్ షాప్ పెట్టుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడని, తన భర్త చనిపోయిన తర్వాత కొడుకుపైనే ఆధారపడి ఐదుగురం బతుకున్నామని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, షాపులో సామాను కూడా తీసుకోనివ్వకుండా తమను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తంచేసింది. 'నా కడుపులో బాధ.. మా కష్టాన్ని పట్టించుకునే వారే లేరు.. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు ముందుకొచ్చి చేసింది మంచి పనేనని మాకు చెప్పాలె' అని నిలదీసింది. ఈ రోడ్డులో అందరివీ తొలగించకుండా కొందరి షాపులనే తొలగించారని, పెద్దోళ్లను వదిలిపెట్టి పేదలపై అధికారులు ప్రతాపం చూపుతున్నారని వాపోయింది. 'మాకు సమయం ఇస్తే.. సామాను తీసుకుని పోయేటోళ్లం. అట్లనే కూల్చడం వల్ల లక్ష రూపాయల దాకా నష్టం › 11వ పేజీలో



హైదరాబాద్ కేపీహెచ్‌బీ కాలనీలోని ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారుల దుకాణాలను అధికారులు కూలుస్తుండటంతో ఆవేదన వ్యక్తంచేస్తున్న జయమ్మ

## ఏడాది గడిచినా ఆదుకోరా?

- రోడ్డు కోసం మా ఇండ్లు కూల్చేశారు
- 70 ఏండ్ల నివాసాలను నేలమట్టం చేశారు
- ప్రభుత్వం పరిహారమూ ఇవ్వలేదు.. మాకు పునరావాసమూ కల్పించలేదు
- 19 దళిత కుటుంబాల ఆవేదన

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ): ముషీరాబాద్ నియోజకవర్గం, గాంధీనగర్ డివిజన్‌లోని స్వామి వివేకానందనగర్ కాలనీలో 70 ఏండ్లుగా నివాసముంటున్న తమ ఇండ్లను ఏడాది క్రితం కూల్చివేసిన ప్రభుత్వం ఇంతవరకు తమకు ప్రత్యామ్నాయం చూపలేదని బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తమ ఇండ్లకు పట్టాలున్నాయని, ఘర్ పట్టీ (ఇంటి పన్ను) కడుతున్నామని, అయినప్పటికీ సంపన్నుల కోసం నిర్మించిన బహుళ అంతస్తుల భవనానికి అప్రోచ్ రోడ్డు కోసం తమ ఇండ్లను దయాదాక్షిణ్యాలు లేకుండా నేలమట్టం చేశారని వారు వాపోతున్నారు. వివేకానందనగర్ కాలనీలోని 10 ఫీట్ల వెడల్పు కూడా లేని అకీల్‌షా మసీదు మార్గంలో 60 ఫీట్ల రోడ్డు నిర్మించాలని ప్రభుత్వం › 11వ పేజీలో

# రైతన్నల ఆగ్రహం



సూర్యాపేట జిల్లా వెంకేపల్లిలో ఎమ్మెల్యే సామేల్‌ను నిలదీస్తున్న మహిళలు

## రుణమాఫీపై ఎమ్మెల్యే నిలదీత

**మాట తప్పిన కాంగ్రెస్‌కు మళ్లీ ఓట్లేయం**

- సూర్యాపేట జిల్లాలో ఎమ్మెల్యే సామేల్‌కు తేల్చిచెప్పిన మహిళలు
- పలు జిల్లాల్లో రైతుల ఆందోళన.. ఖమ్మంలో ఉత్తరాల ఉద్యమం

నూతనకల్, డిసెంబర్ 10 : రుణమాఫీ కాలేదని మహిళా రైతులు భగ్గుమన్నారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల పరిధిలోని వెంకేపల్లిలో మంగళవారం మహిళలు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను నిలదీశారు. వెంకేపల్లిలో బండి యాదగిరి విగ్రహావిష్కరణ స్థల పరిశీలన కోసం ఎమ్మెల్యే రాగా.. మహిళలకు అక్కడికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి.. ఇప్పటివరకు పూర్తి చేయలేదని అన్నారు. రైతు భరోసా ఇస్తామని చెప్పినా ఆ ఊసే లేదని ఎమ్మెల్యేను నిలదీశారు. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లు వేయలేమని తేల్చిచెప్పారు. నెల రోజుల్లో అర్హులైన వారందరికీ రైతు రుణ మాఫీ చేస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

## సీఎం చెక్కు చెల్లలే!

- రైతు పండుగలో రేవంత్ చెక్కులు
- 10 రోజులైనా పైసలు జమకాని వైనం
- నవంబర్ 30న నాల్గో విడత ప్రకటన
- 3.13 లక్షల మంది రైతులకు రూ.2747.67 కోట్లు రుణమాఫీ
- రైతు ఖాతాల్లో నేటికీ జమకాని పైసలు
- ఎప్పటికివస్తాయో తెలియని పరిస్థితి

హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ): రైతులకు రుణమాఫీ పైసలు జమ కావడం లేదు. నాలుగో విడత రుణమాఫీ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించి 10 రోజులవుతున్నా ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో పైసలు పడలేదు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నట్టు తెలిసింది. రుణమాఫీ అర్హుల జాబితాను బ్యాంకులకు, గ్రామాలకు అందించిన ప్రభుత్వం.. పైసలు మాత్రం తర్వాత ఇస్తామని చెప్పినట్టు సమాచారం. కొన్ని ప్రాంతాల్లో మాత్రం › 10వ పేజీలో

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

మెదక్ జిల్లా జగ్గంపేటలో ఘటన › 10



## ఎస్‌ఎం కృష్ణ కన్నుమూత

- అనారోగ్యంతో తుదిశ్వాస
- కర్ణాటక ముఖ్యమంత్రిగా, విదేశాంగ మంత్రిగా సేవలు › 7






# రాహుల్‌కు రాం రాం

- ఆయన నాయకత్వ పటిమపై మిత్రపక్షాల్లో సడలిన నమ్మకం
- హర్యానా, మహారాష్ట్ర ఫలితాలతో కూటమిలో కుదుపు



- ముదిరిన 'నాయకత్వ' వివాదం
- మమతకు జై కొడుతున్న నేతలు
- ఆమె వైపే అఖిలేశ్, పవార్, ఉద్ధవ్
- తాజాగా జైకొట్టిన లాలూ, తేజస్వీ
- కూటమిలో లేకున్నా తృణమూల్ అధినేత్రికి మద్దతు తెల్పిన వైసీపీ

ప్రతిపక్ష ఇండియా కూటమిలో నాయకత్వ పోరు ముదురుతున్నది. ఇటీవలి హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో దారుణ ఓటమితో కాంగ్రెస్, రాహుల్‌గాంధీ నాయకత్వ పటిమపై కూటమి భాగస్వామ్య పార్టీల్లో నమ్మకం సడలింది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు ఆందోళన చెందుతున్నారు. ప్రత్యామ్నాయంగా మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) మమతకు మద్దతు తెలుపగా, తాజాగా ఈ జాబితాలో ఆర్జేడీ కూడా చేరింది. తటస్థ పార్టీ అయిన వైఎస్సార్ సీపీ కూడా మమతకు మద్దతు తెలపడం గమనార్హం. ఇండియా కూటమిలో తమ నాయకత్వానికి ఎసరు వస్తుండటంతో కాంగ్రెస్.. మమతపై ఎదురుదాడిని ప్రారంభించింది. › 7

## ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్‌పై అవిశ్వాసం

తీర్మానం ప్రవేశపెట్టిన విపక్షాలు.. విచారకరమన్న కేంద్రమంత్రి రిజిజు



న్యూఢిల్లీ, డిసెంబర్ 10: పక్షపాత వైఖరితో సభను నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ రాజ్యసభ చైర్మన్, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌పై విపక్షాలు మంగళవారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. కాంగ్రెస్ నేతలు జైరాం రమేశ్, నాసీర్ హుస్సేన్‌లు రాజ్యసభ ప్రత్యేక కార్యదర్శి పీసీ మోదీకి ఈ నోటీసును అందజేశారు. ఈ నిర్ణయం బాధాకరమే అయినా పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవిశ్వాసం పెట్టినట్టు ఇండియా కూటమి › 7వ పేజీలో






• నమస్తే తెలంగాణ కథనాలకు స్పందన



## రాజన్న కోడెల విక్రేతల అరెస్టు

- ప్రధాన నిందితుడి సహా ముగ్గురికి రిమాండ్
- సిఫారసు లేఖతో మంత్రి అనుచరుడికి కోడెలు
- మరో ఇద్దరితో కలిసి అమ్ముకున్నట్టు ఆరోపణ
- మొదటినుంచీ రాంబాబుది అక్రమ వ్యాపారమే
- ఫేక్ సొసైటీ పేరుతో దందాలు వెలుగులోకి..

గీసుగొండ, డిసెంబర్ 10 : వేములవాడ రాజన్న కోడెలను సొసైటీ పేరుతో తెచ్చి విక్రయించిన ముగ్గురిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మనుగొండకు చెందిన మాదాసి రాంబాబు రాజన్న కోడెలను తెచ్చి కబేళాలకు తరలిస్తున్నట్టు గత నెల 29 వెలగందుల రాజు ఫిర్యాదు చేశాడు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు ఈ నెల 1న రాంబాబుపై కేసు నమోదు చేశారు. రాజన్న ఆలయ ఈవోకు ఈ నెల 3న గీసుగొండ ఎస్సై కుమార్ › 11వ పేజీలో

# మళ్లీ ఫుడ్ పాయిజన్

- 30 మంది విద్యార్థినులకు అస్వస్థత
- తాండూరు ఆశ్రమ పాఠశాలలో ఘటన
- వారం రోజులుగా వంటలపై ఫిర్యాదు
- విద్యార్థినుల తల్లిదండ్రుల ఆందోళన

తాండూరు, డిసెంబర్ 10: రాష్ట్రంలో మరోసారి ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటుచేసుకున్నది. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో 30 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే విద్యార్థినులను తాండూరు ప్రభుత్వ దవాఖానకు తరలించి, వైద్యం అందించారు. తాండూరులోని › 5వ పేజీలో



కడుపునొప్పితో విలపిస్తున్న విద్యార్థినిని దవాఖానకు తరలిస్తున్న పాఠశాల సిబ్బంది

'మోత్కూర్' ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్సీ సీరియస్ › 5



## 'మంచు' కుంపటి!

- రచ్చకెక్కిన కుటుంబ ఆస్తి తగాదాలు
- మోహన్‌బాబు, మనోజ్‌పై కేసు నమోదు
- జల్‌పల్లి నివాసం వద్ద రోజంతా హైడ్రామా
- మనోజ్, విష్ణు బౌన్సర్ల మధ్య ఘర్షణ › 11
- జర్నలిస్టులపై దాడిచేసిన మోహన్‌బాబు
- దాడిని ఖండించిన జర్నలిస్టు సంఘాలు